REGD. NO. 40A | విడిప్రతి 0-2-0 | 30-3-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 : మేనేజింగు ఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 13

## ప్రాంతీయ సంఘము ప్రత్యేక రాష్ట్ర కాంగ్రెసు

# అన్నీ ప్రత్యేకతలైనపుడు ఇక కలిసేదేమిటి?

★★ ఆంధ్ర భావతరంగాలు ★★

ఆతుకుల బొంతగావున్న క్రొత్తరాష్ట్రం పేరు ఎవ్వరికీ నచ్చలేదు. ప్రాంతాలు ఏకమైనా, పేరుమాత్రం అతుకును సూచించడం; ప్రజలు కలిసిపోయినా, వారు వేరువేరు రాష్ట్రాల వారని శాశ్వతంగా విభేదం సృష్టించడం ఎవ్వరికి సమ్మతికరమౌతుంది?

అందువల్లనే యీ వారంలో ముఖ్యమంత్రి గారి అధ్యక్షాన జరిగిన శాసనసభలోని అన్ని పార్టీల నాయకుల సమావేశంలో క్రొత్త రాష్ట్రంపేరు 'ఆంధ్రప్రదేశ్' అని వుండాలని సూచించబడింది. ఇది ఎంతో సముచితంగావుంది. తెలంగాణా నాయకులకు యీ పేరు నామోదించడంలో ఎలాంటి అభ్యంతరము వుండబోదని ఆశిస్తాము.

ప్రాంతీయ సంఘము ఆంధ్రరాష్ట్రానికి అవసరంలేదని, తెలంగాణాకుమాత్రం చాలునని; జనరల్ ఎన్నికలు ప్రస్తుతం తెలంగాణాలో ఒక్కదానిలో జరిగినా, వచ్చేదఫాయందైనా- అంటే 1962 కుందైనా- రెంటికి ఒకేసారి వచ్చునట్లు చూడాలని; హైకోర్టు, రాజధాని ఒకేచోట వుండాలని, హైకోర్టు విభాగం యింకోచోట వుండకూడదని; క్రొత్తరాష్ట్రానికి లెజిస్లేటివ్ కౌన్సిలువుండాలని మున్నగు సూచనలు అన్ని పార్టీల నాయకుల సమావేశంలో చేయబడినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ అగ్ర నాయకులు, కేంద్రప్రభుత్వము వీటిని పరిశీలించి ఆమోదించవలసి వుంటుంది.

★

తెలంగాణాకు ఆరు సంవత్సరాలవరకు ప్రత్యేక రాష్ట్రకాంగ్రెస్ సంఘముంటుందని, యీ విషయంలో ఒడంబడిక కుదిరిందని,

## ● క్రొత్త పన్ను రైతుకునష్టం, ప్రజలకు భారం
## ● తిరుగుబాటుదార్లను కాంగ్రెస్‌లో చేర్చే ప్రయత్నం
## ● ఉచ్చులు బిగించబట్టి విజయం కలిగింది!

ఆ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు నరసింగరావుగారు ప్రకటించారు. ఒడంబడిక అనేది కుదిరివుండడం యదార్థమైతే, రెండు రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు ఆంధ్రనాయకులు సమ్మతించివుండడం నిజమైతే, యింతకంటే అపసవ్యమైన విషయం మరొకటుండదు. ప్రాంతీయసంఘము ప్రత్యేక రాష్ట్రకాంగ్రెస్ సంఘాలు, ప్రత్యేకత తెలిపేపేరు అన్నీ ప్రత్యేకతలైనపుడు, అయిదేళ్లు వేరుగా కాపురం చేసుకుంటామన్నవారిని, నిర్బంధంగా తీసుకొచ్చి చేర్చుకోడం దేనికి? అయిదేళ్లు ప్రత్యేకంగా వుండాలనే తమ ఆశయాన్ని తెలంగాణా నాయకులు పరోక్షంగా సాధించుకున్నారు. పొరపాటుబడింది, తొందరపడింది, భ్రమపడింది ఆంధ్రనాయకులుగానే కనుపిస్తారు.

ప్రత్యేక రాష్ట్ర కాంగ్రెస్ సంఘమున్నదానివల్ల ఎన్నో చిక్కులున్నాయి. ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయంలోనే కాదు, ప్రతివిషయంలోనూ అలావుండడం నష్టదాయకమే. అవసరమైతే తెలంగాణాకు ప్రాంతీయ కార్యాలయం పెట్టుకోవచ్చు. ఆంధ్ర కాంగ్రెస్ సంఘంలోగూడా, అందుబాటులో లేని రాయలసీమ, విశాఖజిల్లాలకు అనంతపూరు విశాఖపట్టణంలలో ప్రాంతీయ కార్యాలయాలుండేవి. వ్రుపాధ్యక్షులో, కార్యదర్శులో వీటిని నిర్వహించవచ్చు. ఇలాంటి ఏర్పాటైనా బాగుంటుంది కాని, ఏకరాష్ట్రంలో రెండు రాష్ట్రకాంగ్రెస్ సంఘాలు స్వతంత్రంగా వ్యవహారం చేయడం అంగీకరింపరాని విషయం. ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు యీవిషయంలో పట్టుదలను ప్రదర్శించి, యిలాంటి సూచనలు అమలు జరగకుండా చూడడం అవసరం.

★

ప్రజల నిత్యజీవితావసర వస్తువులపై మరొక క్రొత్త పన్ను పడబోతున్నది. వడ్లు, బియ్యము, వుల్లిపాయలు, కొబ్బెర, చింతపండు, చక్కెర, పసుపు వీటి కొనుగోలుపై పన్ను విధించుటకు ఆంధ్రమంత్రివర్గం నిర్ణయించిందట. ఈ వస్తువులను కొనుగోలు చేసే వ్యాపారస్తులకు యీ పన్ను వుద్దేశించబడినా, యీ బాధను అనుభవించబోయేది రైతులు, వస్తువుల వినియయదార్లే. అమ్మకం పన్ను వ్యాపారస్తులమీద ఏమాత్రం పడుతున్నదో, కొనుగోలు పన్నుగూడా అంతమాత్రమే పడబోతుంది. ఈ క్రొత్త పన్నుల వల్ల రైతుల ధాన్యానికి ధర తగ్గుతుంది, వినియయదారుకు బియ్యం ధర పెరుగుతుంది. అట్లనే క్రొత్తగా పన్ను పడబోయే వస్తువుల ధరలుగూడా పెరిగిపోతవి. అంటే ప్రజలు తమ ఆహారానికి సంబంధించిన పదార్థాలను అధిక వెలలకు కొనవలసివస్తుందన్నమాట. ఏ పన్నుబడినా రైతులు, వారికి సంబంధించిన

—తరువాత 8 వ పేజీలో



నెల్లూరులో శ్రీ కస్తూరిదేవి విద్యాలయ మాతృ భవనాలను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు.


••• చందాలివ్వని పెద్దలు •••

సెనగలగూడూరు బాకి రూ. 7-6-0 లు

| | | |
|---|---|---|
| కార్డులు | — | 12 |
| వి. పి. లు | — | 4 |
| రిప్లయికార్డు | — | 1 |

అనంతపూర్ జిల్లా తాడిపత్రితాలూకా సెనగలగూడూరు వాస్తవ్యులు ఒక బాధ్యతగలవ్యక్తి రూ. 7-6-0 లు బాకీ వున్నారు. అందుకుగా 12 కార్డులు, 4 వి. పి. లు, 1 రిప్లయికార్డు పంపినాము. కాని అన్నీ వృథా అయినవి. బాధ్యతగల వ్యక్తులు ఏవిధంగా వ్యవహరిస్తున్నారో చూడండి. ఇంతటనైనా వారుచందాపంపి సహాయపడవలెనని కోరుచున్నాము.

నెల్లూరు వెంకట్రామానాయుడు.
పత్రికాధికారి.





ఉగాదినాడు వనదేవి వసంతోత్సవానికి

1. రాజరేఖ బ్లీచ్డు ఫుల్‌వాయిల్
2. రాజలక్ష్మి బ్లీచ్డు ప్రింటెడ్‌వాయిల్
3. రాజశోభ బ్లీచ్డు ఫుల్‌వాయిల్
4. రాజసుందరి బ్లీచ్డు ప్రింటెడ్‌వాయిల్

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

(Experts in Silks)

ట్రంకురోడ్డు :: నెల్లూరు

ఆదివారమునాడు ఒంగోలులో మా బ్రాంచి "శంకర్ సిల్కు హౌస్" తెరచియుంచెదము.

## సెలక్టు కమిటీ మార్పులతో

# ఇనాముల సవరణబిల్లు

★ ఇనాం గ్రామంలోని, జమీందారీ గ్రామంలోని ఎట్టి ఇనాం భాగమైనా ఎస్టేటు అగునని నిర్వచించవలెను.

★ ఖండ్రికలు అనే మాటనుగూడా చట్టంలో చేర్చవలెను

★ మౌంజీ గ్రామం యినాంఅయినా కాకున్నా శివార్లు - ఖండ్రిగలు, అందలి భాగములు ఇనాములుగా యివ్వబడినచో అవన్నీ ఎస్టేట్లని సవరించవలెను

★ ఫైనల్ తీర్పుల పునర్విచారణలో 7 వ సెక్షన్‌లో వున్న అస్పష్టతను తొలగించవలెను.

★ రెండు సంవత్సరాల బకాయీని, బిల్లులోని రేటు ప్రకారం చెల్లించిన బకాయి అంతా రద్దగునని బిల్లులో మార్పు కావలసివున్నది.

ఈ సవరణబిల్లు యినాం రైతులకు చాల కాలమునుండి జరుగుచున్న అన్యాయాన్ని, కష్టపరంపరలను తొలగించడానికి తీవ్ర ప్రయత్నం చేసిన దనుటలో యెట్టిసందేహము లేదు. ఈ సవరణబిల్లులోని లోపాలను గురించి సెలెక్టుకమిటీ అనేక ప్రాంతాలుతిరిగి, అనేక

శ్రీ
ఆరెకపూడి రామనాథం
బి. ఏ., బి, యల్.,

మందిని విచారించి ఒక రిపోర్టును తయారు చేసింది. సెలెక్టుకమిటీ చేసిన సూచనలతో ఆంధ్రప్రభుత్వం తిరిగిబిల్లును గజెట్టులో ప్రకటించింది.

సవరణ బిల్లులోని చాలాలోపాలను యీ సెలెక్టుకమిటీ సవరించిందనుటకు సందేహము లేదు. యినాందార్లు, యినాం రైతులు లక్షలాది సొమ్మును వెచ్చించకుండా, సమస్యల పరిష్కారానికై తమ కాలాన్ని వ్యయం చేయకుండా ఉభయుల సమస్యలను విచారణకు రెవెన్యూకోర్టులకు ట్రిబ్యునల్సుకు అధికారమిచ్చి ఉభయులను రక్షించింది. ఒక గ్రామములోని భాగం యెస్టేటు అగునాకాదా అను మీమాంసపై ఉభయపార్టీలు తగవులాడకుండా గూడ సూచనలను చేసింది. ఒక గ్రామములోని ⅓ భాగంకంటే తక్కువకాని అని, ⅓ వంతుకు తక్కువకాని భాగాలే యెస్టేట్లు అని సవరణబిల్లులోని హంశమును తొలగించి యినాం గ్రామములోని యేరియాతో నిమిత్తం లేకుండా అన్ని యినాములు యెస్టేట్లని నిర్వచించి రైతుల అనాది హక్కులను నిలబెట్టింది. యెస్టేటు అనేపదనిర్వచనాన్ని గురించి 50, 60 సంవత్సరాలనుండి ఉన్న, ఉభయులను కోర్టులకీడ్చి లక్షలాదిసొమ్మును వెచ్చింపజేసిన తగవును యీ సెలెక్టుకమిటీ పరిష్కరించింది. యెస్టేటుపదనిర్వచనం చాలవరకు సరియైనస్థితిలోనికివచ్చింది. ప్రభుత్వానికివున్న ఆర్థిక యిబ్బందులవలన యినాముల రద్దుచట్టాన్ని వెంటనే అమలులోనికి తీసికొని రాజాలక శిస్తులవిషయంలో సెలెక్టు కమిటీ ఒక మధ్యమార్గాన్ని అవలంబించింది. ఈ మార్గం తాత్కాలికమమాత్రమే. ఈ సూచనవలన భూమిలోపండే ముఖ్యపంటలో 1/3 వంతును గాని,యేర్పాటు ప్రకారం చెల్లించవలసిన మొత్తమును గాని, యీ రెంటిలో యేదితక్కువైతే దానినే చెల్లించునట్లు సూచించింది. దేవాదాయ, ధర్మాదాయ విద్యావిషయిక యినాముల విషయములలో మాత్రం యీ సూత్రాన్ని అనుసరించలేకపోయింది. దేవాలయాలను ధర్మసంస్థలను పోషించుటకు వేరు యేర్పాట్లుచేయుటకు వీలుకాక తాత్కాలికముగా యీసంస్థల యినాముభూముల్లో పండేపంటలో సగంగాని, యేర్పాటుప్రకారం చెల్లించవలసిన నగదునుగాని యీ రెంటిలో యేది తక్కువైతే దానిని చెల్లించునట్లు సెలెక్టు కమిటీ నిర్ణయానికివచ్చింది.

సెలెక్టు కమిటీ సిఫార్సులతో ప్రకటించబడిన బిల్లుప్రకారం యేరియాతో నిమిత్తం లేకుండా అన్ని యినాముగ్రామాల్లోని, అందలి భాగముల్లోని సివార్లులలోని రైతులకు జిరాయితీ హక్కులు యేర్పడినవి. శిస్తులు కొంతవరకు తగ్గినవి. కోర్టుల చుట్టూ తిరుగకుండా, సొమ్ము వృధాచేయకుండా త్వరితపరిష్కారానికి మార్గాలు యేర్పడినవి. అయితే బిల్లులోనుండి చాకిరీ యినాములు మినహాయించబడినవి. బకాయి శిస్తులుగూడ పైన తెల్పినప్రకారం చెల్లించుటకు యేర్పాటు కాబడింది.

సెలెక్టు కమిటీ సిఫార్సులతో ప్రకటించబడిన బిల్లులోగూడ కొన్ని లోపములు ఉన్నవి. అట్టి లోపములను అసెంబ్లీ సవరించునట్లు చూడవలసియున్నది.

### మొదటి లోపము

యెస్టేటుపదనిర్వచనములో యినాము గ్రామములోని యెట్టి భాగమైనను యెస్టేటుగా నిర్వచింపబడినది. యినాము గ్రామం యెస్టేటు అని సెక్షన్ 3 (2) డి i లో చెప్పబడినది. 3 (2) D ii లో యినాములోని యెట్టిభాగమైనను అని వున్నది. అంటే ఆ గ్రామం యినాంగా యివ్వబడిన గ్రామమై వుండాలి. తరువాత ఆ గ్రామంలో ఒక భాగమైఉండవలయును. యినాముగ్రామాన్ని యెస్టేటు అని నిర్వచించిన తరువాత, యినాం గ్రామంలోని భాగంగూడ యెస్టేటుఅని నిర్వచించడంలో కొంత చిక్కు ఏర్పడినది. ఎస్టేట్సులాండుఆక్టు జమీందారీ గ్రామాలకు యినాముగ్రామాలకు ఆదిలో యేర్పాటు కాబడియున్నది. ఒక జమీందారీ గ్రామంలో 3/4 వంతులు యినాముగా యివ్వబడినచో యీ బిల్లుప్రకారం అది యెస్టేటు కాకుండా పోవుటకు సావకాశంవున్నది. 3(2) డి ii లో యినాం గ్రామములోని యెట్టి భాగమైనా అని చెప్పబడినదేగాని, జమీందారీ గ్రామములోని యెట్టి భాగమైనా అని చెప్పబడియుండలేదు. రైతులు అనాదినుండి ఆందోళనచేయుచున్నది యిట్టి యినాములన్నింటిని యెస్టేట్లుగా పరిగణించుమనిగదా. యినాము గ్రామంలోని, లేక జమీందారీ గ్రామంలోని యెట్టి యినాము భాగమైనను యెస్టేటు అగునని నిర్వచింపబడవలసియున్నది. కానిచో నేలకోలది రైతులు దెబ్బతినిపోతారు. యినాము గ్రామములోనిభాగము అనేపదము తోపాటు జమీందారీ గ్రామములోని యెట్టి యినాముభాగము అను పదములను గూడ 3 (2) D ii లో చేర్చవలసియున్నది.

### ఖండ్రిగనుగూడా చేర్చాలి

ఖండ్రిక అనేమాట యీ సవరణ బిల్లులో నుండి తొలగించబడినది. ఖండ్రికంటే ఆ గ్రామ భాగం గనుక వాటికి యినాము గ్రామభాగము అనే నిర్వచనమే సరిపోవునని సెలెక్టు కమిటీ ఊహించి యుండవచ్చును. చట్టములో యిట్టి లోపములవలన రైతులు కోర్టుల పాలు కాకుండా ఖండ్రికలు అనే మాటనుగూడ చేర్చవలసియున్నది.



మనదేశ పశుసంపద 15కోట్ల 55లక్షలు. అంటే యిది ప్రపంచపశుసంపదలో నాల్గవభాగమన్నమాట. కాని పాలివ్వడంలోమాత్రం మనపశువులు అన్నిదేశాలకంటేవెనుకబడ్డాయి. పశుగణాభివృద్ధికి పాడిపరిశ్రమ పెంపకానికి మన పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యమివ్వబడింది. బీహారురాష్ట్రంలోని సోనేపూర్‌లో ఏర్పాటైనఒక పశువులసంతను యీచిత్రంలో చూడవచ్చు.

### మౌంజీ గ్రామం ఇనాముగాకున్నా....

శివార్లు గ్రామంలోని భాగములుగా యీ బిల్లులో చెప్పబడినవి. మౌంజీ గ్రామం యినాముగా యివ్వబడకుండా ఖండ్రికమాత్రమే యినాముగా యివ్వబడినను, శివారుమాత్రమే యినాముగా యివ్వబడినను యిట్టి శివారుగాని, ఖండ్రికగాని యెస్టేటు అగుటకు యీ బిల్లుప్రకారం వీలులేదు. దానికి కారణం మౌంజీ గ్రామం యినాము గ్రామముగా యివ్వబడియుండకపోవుటయే. 3 (2) డి ii లో "యినాము గ్రామములోని యెట్టిభాగము" అని చెప్పబడియున్నది. మౌంజీ (ముఖ్య,అసలు) గ్రామం యినాము అయివుండాలి. దానితోపాటు శివార్లు, ఖండ్రికలుగూడ యినాము గ్రామంటు అయివుండాలి. ఈ రెంటిలో యేది లోపించినా యేదీ యెస్టేటు కాకుండా

—తరువాత 2 పేజీలో

సౌందర్యోపాసకులకు నూతన కానుక!

## అశోకా రాయల్ టాల్కం పౌడర్ డీలక్సు




నూతనం గాతయారైన ఈ పౌడర్—మేలురకం పుష్పాలతో నిపుణులవల్ల తయారైనది. రోజంతా నూతనోత్సాహంగా, హాయిగా, చల్లగా, తాజాపరిమళంతో వుండటానికి మీకు సహాయపడుగుంది. నేడే ఉపయోగించుడు.

అందమైన 2 సైజుల డబ్బాలలో దొరకును. వెంటనే మీ డీలరును విచారించుడు.

విజయా కెమికల్సు - మద్రాసు-7.

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## శిద్దవరపు నారాయణ రెడ్డిగారి అస్తమయం

శిద్దవరపు నారాయణరెడ్డిగారు 22 తేది సా. 7 గంటలకు నెల్లూరు కాపువీధిలో తన స్వగృహమున, మేడపైనుండి (పుర్త్ర రపు రిక్షాన) క్రిందబడి అప్పుడే మరణించిరి. త్రాగుడువల్ల యీ ప్రమాదం సంభవించి వుంటుంది.

ఈ నక్కా మురభ్యాసందప్పు వ్యక్తిగతంగా మంచివాడు. ఎవరికి యేచెరుపు చేసి ఎరుగడు. వీరు యింగ్లండు, కాశ్మీరు యాత్రలుగూడ సాగించినారు.

ఆరాత్రే వీరి శవాన్ని మాచర్లవారిపాలెం చేర్చి దహనక్రియలాచరించిరి. వీరి కుటుంబా నికి మాసానుభూతి. వీరి పేరు నిల్చేటట్లు ఏదైనా ధర్మకార్యము ఆచరింతురుగాక.

## డాక్టర్ మోడిగారు

డాక్టరు మోడిగారు ఏప్రెల్ 30 తేది నెల్లూరువచ్చి, మే 1, 2 తేదులలో ఆపరేషన్లు చేస్తారు.

వి. ఆర్. కాలేజిక్లాసులలో రోగులకు వసతు లేర్పరుపబడును.

19–1–56 ఏర్పడిన మోడీ ఆహ్వానసంఘం వారు 31–3–56 తేది సా॥ 4–30 గంటలకు నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంకిలో సమావేశమై వర్కింగ్ కమిటీ నెన్నుకొనుట, విరాళాల వసూలు కార్యక్రమం నిర్ణయించుట, మోడిగారి రాకసందర్భంలో అవసరమేర్పాట్లు నిర్ణయించుట మున్నగు కార్యక్రమ నిర్ణయం జరుగును.

## జాతీయ ఐచ్ఛికసేన కావలిలో

నేషనల్ వాలంటీర్ ఫోర్సు ట్రెయినింగ్ కావలిలో 20–4–56 నుండి 19–5–56 వరకు జరుగునట. దరఖాస్తులు పంపుకోవలెను.

## కుసుమహరినాధ భజన

కోవూరు తా॥ దామరమడుగులో ఏప్రెల్ 16, 17, 18, 19 తేదులలో జరుగును. ఈ యానందమేళోత్సవాలకు గొప్పగొప్ప భక్తులంతా వస్తున్నారు.

## డబ్బుపోయినా పెట్టెదొరికింది

పాల్‌సన్సు కాఫీ ఏజెంటు టి. యస్. రామస్వామి గారి ట్రంకుపెట్టె 25 తేది రైల్వే ప్లాట్‌ఫారంమీదపోయింది. నవాబుపేటపోలీసు, కపాడిపాలెముకు సంబంధించిన బండిబాలును పెట్టెతో పట్టుకున్నారు. డబ్బు రు 179 లు మాత్రం హరింపబడినా, రు 400లు విలువచేసే గుడ్డలుమాత్రం పెట్టెలోనే వున్నవట.

## గుడ్డికుంకాళమ్మ ప్రసక్తి

శేలూరుకుంకాళమ్మ దేవాలయ ట్రస్టీ తిక్కవరపు వెంకట్రమణారెడ్డిగారు ఆనం వెంకురెడ్డిగారికి అప్పుయిచ్చినట్లు వ్రాశారని, అది అబద్ధమని, యిదివరకుట్రస్టీలు చేసింది గాని చేటిది కాదని, డబ్బు అందరికిచ్చినట్లే వెంకురెడ్డిగారికిగూడా యిచ్చినాంగాని యిందులో విశేషమేమీ లేదని, మున్నగు విషయాలు ఒకస్థానిక పత్రికలోని వ్రాతలకు సమాధానంగా జమీన్‌రైతుకు పంపబడింది. ఈసమాధానం ఆస్థానిక పత్రికకే పంపడం వుచితమని మాతలహా.

---

**కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ సహాయార్థం**

19–5–56 నెల్లూరులో

డాక్టర్ గోపాలురెడ్డిగారి అధ్వర్యాన

**"అలెగ్జాండర్"**

ఆంధ్ర సెక్రెటేరియట్ కల్చరల్ అసోసియేషను వారిచే ప్రదర్శింపబడును.

ఎల్లరు సాయపడప్రార్థన.

—పొణకా కనకమ్మ

---

## డాక్టర్ నాగేశ్వరరావుగారికి వీడ్కోలు

ప్రకృతి చికిత్సకులు డాక్టర్ వి. నాగేశ్వరరావుగారు 11 సం॥గా నెల్లూరులో ప్రకృతి చికిత్సకులుగా, వెనుకబడిన జాతుల సంఘ కార్యకర్తగా, ప్రెస్ వర్కర్లసామాజికుడుగా అనేక రంగాలలో పనిచేసి యీనాడు పెదతండ్రి అవధూతగారి పిలుపుపై బెజవాడ పడమటిలంకలో ప్రకృతివైద్యాలయ డాక్టరుగా వెళ్లుతున్న సందర్భంలో, నెల్లూరు పురమందిరాన తే 25ది శ్రీ కోట వెంకటరంగం గారి అధ్యక్షతన జరిగిన మహాసభలో పలువురు డాక్టరును పుష్పమాలాలంకృతునిగజేసి వీరి సేవాతత్పరతను పలువిధాల ప్రశంసించిరి.

డాక్టరు గొప్ప ప్రకృతి చికిత్సకులు. యెన్నో దీర్ఘవ్యాధులనివారించిరి. మాకు తెలిసి కొన్ని స్ఫోటకం కేసులను అద్భుతంగా చికిత్సించిరి. వీరి 11సం॥ల సాహచర్యాన్ని గోల్పోతున్న నెల్లూరీయులు చాలావిచారాన్ని వెలిబుచ్చుతూ, ఘనమైన ఆదరంతో వీడ్కోలు సంగిరి.

డాక్టరుగారి ప్రజాసేవాసక్తికి ధన్యవాదాలు.


## 'ఎదురీత' - 'దిష్టిబొమ్మలు'

ఈ రెండు నాటకాలు వెంకటగిరి కల్చరల్ ఆర్ట్సు థియేటరువారు 29 తేది నెల్లూరు పురమందిరాన ప్రదర్శించారు-స్వర్గీయ జయరాం కుటుంబ సహాయార్థం.

కళ – పరోపకారత రెంటిచేత నాటికలు రుచించినవి. కుసుమకుమారిగా తిలకంవటన అందరి మెప్పును అందుకున్నది. "దిష్టిబొమ్మలు" రచయిత కేలునటనగూడా ఆధిక్యాన్నందుకొన్నది. మొత్తానికి అందరూ చక్కగానే నటించారు.

## బజారు దరలు

| | | |
|---|---|---|
| పాతమొలగొలుకులు | పుట్టి 1.కి | 280–0–0 |
| కొత్త ,, | ,, | 260–0–0 |
| కొత్త జి. బి. 24 | ,, | 272–0–0 |
| పాత ,, | ,, | 280–0–0 |
| యగ్రి కేసర్లు | ,, | 220–0–0 |
| ఈశ్వర్లు | ,, | 190–0–0 |
| రాగులు | ,, | 200–0–0 |
| జొన్నలు | ,, | 260–0–0 |
| సజ్జలు | ,, | 280–0–0 |



భారత సేవక సమాజం అధ్వర్యాన అనికేపల్లిలో యువజన శిబిరం జరిగింది. అందులో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తమ శ్రమదానంతో రోడ్డును నిర్మించడం చిత్రంలో చూడవచ్చు.



విద్యార్థులు నిర్మించిన మట్టిరోడ్డు

| | | |
|---|---|---|
| మొ॥బియ్యం | 165 తూనులు | 37.12.0 |
| ,, ,, కొత్తవి | ,, | 36.12.0 |
| పిల్లిపెసర్లు | తూము 1.కి | 14–0–0 |
| ఉలవలు | ,, | 13–0–0 |
| నల్లపెసలు | ,, | 20–0–0 |
| పచ్చపెసలు | ,, | 16–0–0 |
| వేరుశనగ | ,, | 8–0–0 |
| దేశమిర్చి | 1 వీశ 1.కి | 3–4–0 |
| ,, రెండోరకం | ,, | 2–12–0 |
| చింతపండు | ,, | 0–12–0 |
| బెల్లం | ,, | 0–8–6 |
| బళ్ళారినూనె | ,, | 2–2–0 |

### వెండి బంగారం

| | |
|---|---|
| బంగారు సవర | 67–8–0 |
| సవరెత్తు బంగారం | 66–0–0 |
| వెండి తులం 1.కి | 1.13.0 |

—తరువాయి 6 వ పేజీలో

## పంచాంగం

### మార్చి తిధులు

| | | |
|---|---|---|
| 31 శని | పంచమి | రా 7–57 గం. ని. |

### ఏప్రేల్ తిధులు

| | | |
|---|---|---|
| 1 ఆది | షష్టి | రా 9–31 గం. ని. |
| 2 సోమ | సప్తమి | రా 11–15 గం. ని. |
| 3 మంగళ | అష్టమి | రా 1– 9 గం. ని. |
| 4 బుధ | నవమి | రా 2–59 గం. ని. |
| 5 గురు | దశమి | తె 4–43 గం. ని. |
| 6 శుక్ర | ఏకాదశి | పూర్తి |

—సిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

## వార్తలు

స్వాతంత్ర్యంవచ్చిన 9 సంవత్సరాల అనంతరం, పాకిస్థాన్ ఒక రాజ్యాంగాన్ని ఏర్పరచుకొని, మొన్న 23 తేది రిపబ్లిక్‌గా రూపొందింది.

• • •

తిరువాన్కూరు – కొచ్చినులో రాష్ట్రపతి పరిపాలన తప్పలేదు. పి. యస్. రావు ప్రత్యేకాధికారిగా, 24 తేది రాష్ట్రపతి ఆ రాష్ట్ర పాలనను తీసుకున్నారు.

• • •

భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు అభ్యర్థి కమ్యూనిస్టు శ్యామల సీతారామయ్య ఎన్నిక రద్దుచేయబడింది.

• • •

అన్ని రాష్ట్రాలలో రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో 70 స్థానాలలో కాంగ్రెస్ 58 గెల్చుకున్నది.

• • •

కర్నూలులో ఒక వైద్యకళాశాల జూన్ 1 తేది ప్రారంభింపబడుతుందట. ఇది ఆంధ్రరాష్ట్రంలో మూడవ వైద్యకళాశాల.

• • •

ఆంధ్ర శాసనసభ 29 తేది వాయిదా పడింది. తిరుగా ఏప్రెల్ 2 తేది సమావేశమౌతుంది.



చిరంజీవి బెజవాడ పట్టాభిరామరెడ్డి — సౌభాగ్యవతి సుజాతమ్మ
వీరి వివాహం 15 తేదీ నెల్లూరులో జరిగింది.



ఆయుష్మంతుడు గొట్టిపల్లి వెంకటరమణారెడ్డి బి. ఇ.,
సౌభాగ్యవతి రామమ్మ
వీరి పెండ్లి 15 తేదీ నెల్లూరులో జరిగింది.

# పెండ్లిండ్ల పురాణం

చిత్రగుప్తుడు

## మేనకూరు ఆదిశేషారెడ్డి కుమార్తె పెండ్లి

పక్కీర్ల జాబితాలో వుత్తమ శ్రేణికి చెందిన, వున్నదున్నట్లు కల్లకపటం లేకుండా మాట్లాడే వక్కీలు పెద్దమనిషి మేనకూరు ఆదిశేషారెడ్డిగారి తనయ చి. సౌ. ప్రమీల బి. యస్‌సీ గారికిని, చిత్తూరువాసిన్ని నెల్లూరులో అడిటరుగావుండే శ్రీ భాష్యగరెడ్డి, బి. కాం, ఎ. సి. ఎ. గారికిని వధువు గృహమున 21–3–56 తేది మధ్యాహ్నం వివాహం జరిగింది. యీ పెళ్ళికి పల్లెటూరు రెడ్లు, నెల్లూరు పెద్దలు చాలామంది విచ్చేసిరి. ఏర్పాట్లు విశేషంగా జరిగినందున వివాహం శోభించింది.

## దొడ్ల - అడపాల పెండ్లి

దొడ్ల బలరామిరెడ్డిగారి పుత్రులు ఆయుష్మాన్ కుమారస్వామి రెడ్డిగారికిని, పొట్లపల్లి అబ్బిరెడ్డిగారి తనయ (సోమవరప్పాడు) శ్రీ॥ సుశీలమ్మగారికిని 21–3–56 మధ్యాహ్నం నెల్లూరు పురమందిరాన వివాహం విజయవంతంగా జరిగింది. ఒకే సమయంలో మేనకూరు ఆదిశేషారెడ్డిగారింట పెండ్లిగూడా జరుగుతున్నందున అతిథులకు కొంత చిక్కుమాత్రం తప్పలేదు.

## రామచంద్రయ్యనాయుడి తమ్ముని పెండ్లి

దక్షిణ్ స్టేషన్ లో ఎక్కువ లాభాన్ని పొందిన ట్రంకురోడ్ దుకాణాదార్, సర్వప్రియుడు ఆర్. రామచంద్రరావు నాయుడుగారి తమ్ముడు శ్రీ వెంచయ్యగారికిని, చిత్తూరు మండలం ఓలేటి శ్రీనివాసులు నాయుడుగారి పుత్రిక శ్రీ॥ సరోజనమ్మగారికిని 21–3–56 న. నెల్లూరు సవాలుపేట చీరళ్ళవారి సత్రంలో వివాహం చక్కగా జరిగింది.

సన్మంగళానిభవంతు.

## 7,870 మైళ్ల సంచారి

తిరునల్వేలిజిల్లా కలుపువాడి గ్రామవాసి పి. పి. స్వామిగారు 4–6–54 తేదిన దేశ యాత్రకు బయలుదేరి మద్రాసు, హైదరాబాదు, బొంబాయి, ఢిల్లీ, కాశ్మీరు, హరిద్వార్, కలకత్తా, కటకం, ఇత్యాదులను కాలినడకను దర్శించి 12 వ తేది నెల్లూరు చేరారు. ఇప్పటికి 7,870 మైళ్లు సంచరించారు. ఇక 600 మైళ్లు నడచి తేనెలాభరుకు స్వగ్రామము చేరగలనని స్వామిగారి విశ్వాసం.

కాశ్మీరు యువరాజు కరణ్ సింగ్, ప్రేమసాగర్ గ్రా, డాక్టర్ రాధాకృష్ణన్, నెహ్రూలాంటి ప్రముఖుల నుండి కలిసికొని వారి ఆశీర్వాదాలు పొందినారు. చాలమంది ఆదరించినారన్ని, పట్టణలను ప్రశంసించారు.

# ఆంధ్రప్రభుత్వ ప్రింటింగు పనులు

## ఆంధ్రప్రెస్సులకే యివ్వ ప్రయత్నిస్తానని నెల్లూరులో ముఖ్యమంత్రి హామీ

ముఖ్యమంత్రి డాక్టర్ గోపాలరెడ్డిగారు నెల్లూరువచ్చిన సందర్భంలో, 17 తేది, నెల్లూరు టవును ప్రెస్ వర్కర్స్ యూనియను వారు, ప్రింటర్స్ అసోసియేషను ఆఫీసులో, ఒక వినతిపత్రం సమర్పించారు. విభజనలో, స్థాయిలో ఆంధ్రదేశంలోని ప్రెస్సులు మద్రాసు ప్రెస్సులకేమాత్రం తీసిపోవని ప్రెస్సులకు పూర్తిగాపని లేనందువల్ల ప్రెస్ కార్మికులు నిరుద్యోగంలో బాధపడుతున్నారని, కావున ప్రభుత్వపనులన్నీ తెలుగు ప్రెస్సులకే పర్కు యిచ్చేటుకివ్వాలని కోరారు. అన్ని ప్రెస్సులకు విద్యుచ్ఛక్తి సదుపాయం కల్పించాలని కూడా కోరారు.

శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానమిస్తూ యింతవరకు ప్రెస్ కార్మికులెవరూ తనకు యిలాంటి నివేదిక యివ్వలేదని, గవర్నమెంట్ ప్రెస్ నూపరింటెండెంటుతో మాట్లాడి ప్రభుత్వ ప్రింటింగు పనులన్నీ ఆంధ్రప్రెస్సులకే యిచ్చుటకు ప్రయత్నిస్తానని హామీయిచ్చారు.

తర్వాత ప్రింటర్సు అసోసియేషను వారు ఏర్పాటుచేసిన తేనీటివిందులో ముఖ్యమంత్రిగారు పాల్గొన్నారు. అసోసియేషను ఎల్. ఎఫ్. ధారమల పని అభివృద్ధిని తెలుసుకున్నారు. విద్యుచ్ఛక్తి విషయంలో, ప్రభుత్వ ప్రింటింగు పనులిప్పించుటలో సహాయపడగలనని చెప్పారు. —మా.వి.

## రాజకీయ బాధితులకు భూముల మంజూరు

17 తేది కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ గోపాలరెడ్డిగారు పాల్గొన్నారు. రాజకీయ బాధితులకు కొంతకేటు వేసి భూములిచ్చుటకు, నెల్లూరుజిల్లాలో ప్రస్తుతం రాజకీయ బాధితులు కోరివున్న చోట్లనే సాధ్యమైనంతవరకు మంజూరు చేయుటకు నిశ్చయించబడింది. ప్రభుత్వ వుత్తర్వు వచ్చిన రెండు మాసాలలోగా పట్టాలు యివ్వడం పూర్తిచేయుగలనని కలెక్టరుగారు చెప్పారు.

## పొట్టి శ్రీరాములుగారి జయంతి

16 వ తేది పొట్టి శ్రీరాములుగారి జయంతి పురమందిరమున జ్ఞాపకబ్రహ్మ అన్నారెడ్డి బలరామరెడ్డిగారి ఆధ్వర్యమున జరుపబడినది. సభలో ఖాజామొహియుద్దీన్, యేసునగ పట్టాభిరామరెడ్డి మున్నగువారు పలువురు శ్రీరాములుగారి మహోన్నతాశయముల గూర్చి మాట్లాడిరి. శ్రీరాములుగారి పటాన్ని కారులో పురవంతట ఊరేగించిరి. హరికథకుడు కనకరత్నాచారిగారు హనుమత్సత్యాగ్రహంగూర్చి హరికథా కాలక్షేపంగావించి శ్రోతల తన్మయులచేసిరి. శ్రీ అప్పల ఆంజనేయులుగారు హరికథకులకు సువర్ణ పతకము బహూకరించుటకు వాగ్దానమిచ్చిరి.

అన్ని శుభకార్యాలకు
అవసరాలకు
సిల్కు
మిల్లు
చేనేత
అన్ని వస్త్రాలకు
నిలయము
రాయవరపు జగన్నాధం
గ్రీన్ ప్యాలెస్
(ఆంధ్రబ్యాంకు ఎదుట)
ట్రంకురోడ్డు — నెల్లూరు

నారసింహ లేహ్యం


బంగారుతో చేసినది. మేహము, నిర్వ్యాధి, నిస్సత్తువ, శుక్లనష్టం, అతిమూత్రములను హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును.
20 రో॥ కర్సు రు. 3–4–0 లు, పోస్టేజి రు. 0–15–0 లు. మా క్యాటలాగుకు వ్రాయుడి.
ఎ. శి. ఎ. అండ్ కో.,
ఆయుర్వేదసమాజం. పెరిదేపి. నెల్లూరుజిల్లా

అందాన్ని — ఆనందాన్ని
రెంటినీ యివ్వగలరు

గుండాలవెంకటసుబ్బారెడ్డి సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు - నెల్లూరు.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మామందు అమోఘంగాపనిచేస్తుంది. అన్నాదినుండి మిమ్ములవిముక్తిచేస్తుంది. దిగులుపడవలదు. వారం మందు రూ. 8–12–0 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మా కేశవులు కుమారుడు)
నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు . 4. ఫోన్ నెం 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరకును

